## 52 అంశాలపై మున్సిపల్‌కౌన్సిల్ సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న వైస్‌చైర్మన్ షెక్షావలి,పాల్గొన్న కౌన్సిలర్లు

తాడిపత్రి అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో మంగళవారం వైస్‌చైర్మన్ వెల్లుట్ల షెక్షావలి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 52 అంశాలపై చర్చించారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై చర్చించి 52 అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో కమీషనర్ శివరామకృష్ణ, వైస్‌చైర్‌పర్సర్ అరుణ, కౌన్సిలర్లు జింక లక్ష్మీదేవి, రహీం, రాబర్ట్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరుకోనలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని ఆలూరు కోన రంగనాథ స్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలు, పూలు, అరటిపిలకలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, అభిషేకం, తిరుప్పావై సేవాకాలంతో పాటు సహస్ర తులసిదళార్చన, నివేదన, శాత్తుమొర్రై, మహామంగళహారతి తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శ్రీఆంజనేయస్వామి, శ్రీశిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఉదయమే తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. మండలంతో పాటు తాడిప త్రి పట్టణం, ఇతర ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



లక్ష్మీవేంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పుట్లూరు మండలం గరుగుచింతలపల్లి సమీపంలో ఉన్న తుంబరకోనలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేకువజామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీలక్ష్మీ సమేత వేంకటేశ్వరస్వామి వారికి వేదపండితులు జానకిరామయ్యశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణాన్ని భక్తులు కనులారా వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. హాజరైన వారికి ఆలయం కమిటీ నిర్వాహకులు నాగేశ్వర్‌రెడ్డి, వెంకటశివ, తదితరులు అన్నదానం ఏర్పాటు చేశారు. యల్లనూరు, పుట్లూరు మండలాలకు చెందిన 20 గ్రామాల ప్రజలు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



యల్లనూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త

యల్లనూరు మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా యల్లనూరు మండల కేంద్రంలోని కోట వీధిలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటరమణస్వామి ఆలయంలో స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని తులసీదళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తెల్లవారుజాము నుండే ఉత్తరద్వారం గుండా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు విజయ్‌స్వామి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఉత్తమ క్లస్టర్ గా అవార్డు అందుకున్న రాగే మురళి



ఉత్తమ క్లస్టర్ అవార్డు అందుకున్న రాగే మురళి.

అనంతపురం రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గంలో క్లస్టర్ ఇంచార్జ్, ఉత్తమ కార్యకర్తల అవార్డు పంపిణీకార్యక్రమం టిడిపికార్యాలయంలోనిర్వహించారు. అనంత రూరల్ మండలము ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన రాగే మురళి కి ఉత్తమ క్లస్టర్ ఇంచార్జ్ అవార్డును మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ క్లస్టర్ ఇన్చార్జిగా అవార్డు అందుకున్న రాగే మురళి మాట్లాడుతూ రూరల్ మండలం, గ్రామంలో టిడిపి పార్టీ బలోపేతానికి నేను చేసిన పనిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యశాఖ మంత్రి నారా లోకేష్ గుర్తించి నాకు ఈ ఉత్తమ క్లస్టర్ ఇంచార్జ్ అవార్డును అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ముదిగుబ్బ డిసెంబర్ 30. ప్రభాతవార్త

మండలంలోని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సీఎం అర్ ఎఫ్ రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని బాధిత కుటుంబాల. సహస్ర కు 58 వేల రూపాయలు. మల్కాపురం ఆదినారాయణ కు 30000 రూపాయలు. పుల్లానాయుడుకు 30,500. రామకృష్ణ కు 38 వేల రూపాయలు. ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు బాధితులకు చెక్కులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య. మరియు ముదిగుబ్బ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్. ధర్మవరం టిడిపి పట్టణ అధ్యక్షుడు సుధాకర్ తదితరులు పంపిణీ చేశారు

## హిందువుల ఐక్యత కోసం హిందూ సమ్మేళనాలు ఏర్పాటు




ప్రసంగిస్తున్న లలితానందదాస్, పాల్గొన్న గ్రామస్తులు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

హిందువుల ఐక్యత కోసమే హిందూ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నామని భారతదేశ సంస్కృతి కాపాడడానికి హిందువులందరూ కలిసికట్టుగా ఉండాలని పులివెందుల ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు లలితానందదాస్ పేర్కొన్నారు. మండలంలోని బొందలదిన్నె గ్రామంలో హిందూ సమ్మేళనాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పులివెందుల ఇస్కాన్ లలితానందదాసు, కసాపురం భజరంగ్‌దళ్ ప్రాంత సహసంయోజక్ రవి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత గొప్ప నాగరికత భారతదేశానిదే అన్నారు. భారతదేశంలో ఉన్న సనాతన హిందూ ధర్మం గొప్పదనం ప్రపంచానికే తెలిసిందన్నారు. అయితే ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔనత్యం గురించి తెలియదన్నారు. ప్రపంచం బాగుండాలని, అన్ని దేశాలు బాగుండాలని, మన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. మహాభారతం, భగవద్గీతను చదివి అహింసను వదలాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొందలదిన్నె హిందూ సమ్మేళన నిర్వహణ సమితి కోట పుల్లారెడ్డి, ఆయా గ్రామాల మహిళలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను పరిశీలించిన ఎమ్మెల్యే జె.సి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని ఆర్డీటి కాలనీలోని టిడ్కో గృహాలను మంగళవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో కలిసి ఆయా గృహాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాల పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

### నూతన సంవత్సర వేడుకల్లో

## శృతి మించితే కఠిన చర్యలు

-రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త



శివగంగాధర్‌రెడ్డి

ఆంగ్ల నూతన సంవత్సరం 2026 వేడుకల్లో శృతి మించితే కఠిన చర్యలు తప్పవని రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు న్యూఇయర్ వేడుకలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశామన్నారు. డ్రోన్ల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అకతాయిలు ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తిస్తే తగిన చర్యలుంటాయన్నారు. న్యూఇయర్ వేడుకలు నిర్వహించుకునే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా పిల్లలు, పెద్దలు అందరూ తమ ఇళ్లలోనే ఉత్సవ వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ జారీ చేసిన సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలన్నారు. రహదారులను బ్లాక్ చేసి వేడుకలు నిర్వహించరాదన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. టపాసులు, డీజేలు నిషేధమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. తల్లిదండ్రులు అప్రమత్తం కావాలన్నారు. పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు.

## 75 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక



జాబ్‌మేళాలో ఎంపికైన వారు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని ఆటోనగర్ వద్ద వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్‌ఎస్‌డిసి) ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సహకారంతో ఈ జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.వి.ప్రతాప్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివరామకృష్ణ, టి.పి.ఓ ఆర్.సునీల్‌కుమార్, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జాబ్ మేళాకు మొత్తం 132 మంది అభ్యర్థులు హాజరుకాగా వివిధ కంపెనీల ప్రతినిధుల ద్వారా నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో 75 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళా విద్యార్థులకు ఉపాధి దిశగా మార్గదర్శకంగా నిలిచిందని వక్తలు పేర్కొన్నారు.

## ధ్యాన శివుని విగ్రహానికి ప్రత్యేకపూజలు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డులో ఏర్పాటు చేసిన ధ్యాన శివునికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు ముందుగా ధ్యాన శివుని విగ్రహాన్ని నీటితో శుద్ధి చేసి మున్సిపాలిటీ వారి ల్యాడర్ సహకారంతో పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

పెద్దవడుగూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్దవడుగూరు మండల కేంద్రంలోని కోటలో వెలసిన శ్రీచెన్నకేశవస్వామి దేవాలయంలో మంగళవారం స్వామివారికి విశేష పూజలను నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను పల్లకిలో వుంచి ప్రకారోత్సవం నిర్వహించారు. ఉత్తర ద్వారంలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని స్వామివారి చల్లని దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## మినుము పంటలో క్షేత్ర దినోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయ సహాయ సంచాలకులు జె.సనావుల్లా

నంబులపూలకుంట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

నంబులపూలకుంట మండలంలోని వెలిచలముల గ్రామంలో వ్యవసాయ శాఖలోని ఆత్మ ఆధ్వర్యంలో రైతు శ్రీ నీలం చంద్రమోహన్ రెడ్డి సాగుచేసిన మినుము పంటపై క్షేత్ర దినోత్సవం వ్యవసాయ సహాయ సంచాలకులు జె.సనావుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడిఏ మాట్లాడుతూ.. మినుము పంట తక్కువ ఖర్చుతో, తక్కువ కాలంలో తక్కువ నీటి తడులతో 60 నుంచి 70 రోజులు లోపలనే పంట చేతికొస్తుందన్నారు. అదేవిధంగా ఎకరాకు ఐదు నుంచి ఏడు క్వింటాళ్ల దిగుబడి తద్వారా క్వింటాలు ధర 7 వేలు నుండి 8 వేలు వరకు పలుకుతుంది. దీనివల్ల రైతుకు ఎకరాకు 30 నుంచి 40 వేల రూపాయలు తక్కువ కాల పరిమితిలో ఆదాయం సమకూర్చడమే గాక నేల సారవంతంగా తయారై తదుపరి పంటకు కూడా నత్రజని ఖర్చులు తగ్గిస్తుందన్నారు. వేరుశనగ, మొక్కజొన్న, వరి పంటలకు ప్రత్యామ్నాయంగా మినుములు సాగు చేయడం శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రబీ వేరుశనగ సాగులో చేపట్టవలసిన ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ యాజమాన్యంపై రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ సిబ్బంది మోనిక, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రాధా, నారాయణస్వామి, అభ్యుదయ రైతులు విజయ్ కుమార్, బసి రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇతర రైతులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

అమడగూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త



పూజల్లో పాల్గొన్న భక్తులు

మండల పరిధిలోని కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీసీతా రామ లక్ష్మణ ఆంజనేయస్వామి దేవాలయం, అమడుగురు శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం, తుమ్మల కొండ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం, బిల్లూరు శ్రీస్తంభ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాల్లో మంగళవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాలను వివిధ రకాల విద్యుత్ దీపాలతో పాటు బెంగళూరు నుండి తెప్పించిన వివిధ రకాల పుష్పాలతో ముస్తాబుచేశారు. మండల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఉత్తరద్వారం నుండి దర్శనం చేసుకున్నారు. అనంతరం వచ్చిన భక్తాదులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల ధర్మకర్తలు పొట్ట పురుషోత్తంరెడ్డి,చింత శరత్‌కుమార్‌రెడ్డి, కోడూరు రామ్మూర్తి భక్తులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన పావని

అమడగూరు. డిసెంబర్ 30 ప్రభాతవార్త



పావని

ఆమడగూరు మండలం గుండువారిపల్లి పంచాయతీ గాజులపల్లి గ్రామానికి చెందిన ఇడగొట్టు శ్రీనివాసులు కుమార్తె పావని పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం మూడవ సెమ్ పరీక్ష ఫలితాల్లో 1000/922 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కూతురు హిందూపురం ఉమెన్స్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతూ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించడం ఆనందంగా వున్నారు. ఈ సందర్భంగా మండలంలో వడ్డెర నాయకులు పావనిని అభినందించి స్వీట్లు తినిపించారు.

## రీసర్వేపై అవగాహన



రీ సర్వేపై ర్యాలీలో పాల్గొన్న రైతులు, అధికారులు

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని సున్నంపల్లి, ఓడీచెరువు గ్రామ సచివాలయంలో మంగళవారం రీ సర్వేపై తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి రైతులకు అవగాహన కలిగించారు. రీ సర్వేతో రైతుల భూ సమస్యలు పరిష్కారంతో పాటు శాశ్వత హక్కుదారులుగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు అవుతారన్నారు. కనుక రైతులు తమ వద్దనున్న భూమికి సబంధించిన అవసరమైన డాక్యుమెంట్లుతో రెవెన్యూ అధికారులకు, సర్వేయర్‌లకు సహకరించాలని కోరారు. జాయింట్ ఎల్‌పియం కాకుండా వేరువేరుగా ఎల్‌పియంలు చేయించుకోవాలన్నారు. దీంతో ప్రభుత్వ పథకాలు, రుణాలు పొందేందుకు అర్హత సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస రెడ్డి, విఆర్ఓ శ్రీలత,వీడిఓ శంకర, రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## వైకుంఠనాధుడికి విశేష పూజలు

నంబులపూలకుంట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రం నడింబోటు కొండ వద్ద నిర్మించబోతున్న శ్రీ వైకుంఠ నారాయణస్వామి సన్నిధిలో దాతల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం వైకుంఠ నాథుడికి విశేష పూజ అలంకారం నిర్వహించారు. భక్తాదిభక్తులు వైకుంఠ నారాయణస్వామి దర్శించుకోవడం జరిగింది. ఎన్‌పి కుంట వైకుంఠ నాథుడు ఆయన యొక్క దీవెనలు మండల ప్రజలకు ఎల్లవేళందాలని వారికి వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ వైకుంఠ నారాయణస్వామి ఆయన దీవెనలు అందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కందికుంట



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) డైరీ, క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మంగళవారం ఆయన నివాసంలో ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. రాబోయే కొత్త సంవత్సరంలో ఉపాధ్యాయులు, ప్రభుత్వ ప్రతిష్ట దేశ వ్యాప్తంగా కీర్తించే విధంగా పని చేయాలని విద్యా రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ఒక నమూనాగా తయారు చేయాలని ఉపాధ్యాయ అవసరాలు, ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మల్లికార్జున, రవివర్ధన్‌రెడ్డి, సునీల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటాం

కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా



అనుమతి లేకుండా నిర్మిస్తున్న బిల్డింగ్ పనులను నిలుపుదల చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి

అనంతపురం రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అనంతరం మండలం, కుక్కలపల్లి, రుద్రంపేట గ్రామపంచాయతీలలో అనుమతి లేకుండా ఇల్లు కానీ, ఇతర నిర్మాణాలు చేపడితే వాటిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంపేట గ్రామపంచాయతీ లోని సర్వేనెంబర్ 146/3 లో అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టడంతో గత రెండుసార్లు నోటీసులు జారీ చేశామని, మేము జారీ చేసిన నోటీసులకు సమాధానం ఇవ్వకపోవడంతో తిరిగి మంగళవారం ఆ బిల్డింగ్ యజమానికి మూడోసారి నోటీసు అందజేసి బిల్డింగ్ నిర్మాణ పనులను జరగకుండా సచివాల య సిబ్బందితో కలిసి వెళ్లి నిలిపివేయడం జరిగిందన్నారు. నిర్మాణం చేపడుతున్న బిల్డింగ్ యజమానికి అనుమతి తీసుకోకుండా బిల్డింగ్ నిర్మాణ పనులు చేపడితే సెక్షన్ 88 (2) ప్రకారం కోర్టులో క్రిమినల్ కేసు దాఖలు చేయబడతామని ఆయనకు తెలియజేయడం జరిగిందన్నారు.

## న్యూఇయర్ పేరుతో హద్దులు మీరితే కఠిన చర్య

- ఎస్షై బి.మల్లికార్జున రెడ్డి

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 30, ప్రభాతవార్త



ఎస్షై బి మల్లికార్జునరెడ్డి

నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తూ, హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బి.మల్లికార్జునరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేటి (బుధవారం)నుంచి న్యూ ఇయర్ వరకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ను అమలు పరుస్తున్నామని, న్యూ ఇయర్ అంటూ రోడ్లపై కొచ్చి, మద్యం సేవించడం, ద్విచక్ర వాహనాలు తిప్పడం, మద్యం సేవించి, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థ నిబంధనలను ప్రజలు తూచా తప్పక పాటించాలని, డిసెంబర్ 31 తేదీన సాయంకాలం 4గంటల నుండి జనవరి 1వ తారీఖు ఉదయం 9 గంటల వరకు హోటల్స్, రెస్టారెంట్స్, డాబాలు, మద్యం దుకాణాలు, మూసివేయాలన్నారు. మద్యం సేవించి రోడ్లపై వాహనాలతో యువకులు తిరుగుతూ కనిపిస్తే కేసులు పెడతామని ఎస్ఐ హెచ్చరించారు. మండలములో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లకు, తావు లేకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. న్యూ ఇయర్ అంటూ యువకులు విచ్చలవిడిగా మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ, మీ అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని, ఈ విషయాన్ని ప్రజలు,యువకులు ముఖ్యంగా యువత వారి తల్లి,దండ్రులు గమనించి పోలీసు వ్యవస్థ ఇచ్చిన నిబంధనలను ప్రజలందరూ తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ బి మల్లి కార్జున రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## టిడిపి పట్టణాధ్యక్షునిగా టాటా హాజీ

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త



టాటా హాజీ

తెలుగుదేశం పార్టీ తాడిపత్రి పట్టణాధ్యక్షునిగా టైలర్స్‌కాలనీకి చెందిన టాటా హాజీని నియమించారు. టాటా హాజీ గత మున్సిపల్ ఎన్నికల్లో టైలర్స్‌కాలనీలోని రెండు వార్డులకు టిడిపికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ల గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఆయన సేవలను గుర్తించిన మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి తాడిపత్రి పట్టణాధ్యక్షునిగా నియమించాలని అధిష్టానానికి సిఫారస్ చేయడంతో ఆయనను నియమించినట్లు పార్టీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. తనను పట్టణాధ్యక్షునిగా నియమించడం పట్ల మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీ కార్యాలయానికి రాని కార్యదర్శి..

- ఉదయం II గంటలైనా తెరవని కార్యాలయం - కార్యదర్శి గ్రామానికి ఎప్పుడొస్తుందో ఎప్పుడు పోతుందో తెలవదు: గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు




అనంతపురం రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కట్ట కిందపల్లి గ్రామ పంచాయతీలోని కార్యాలయం ఉదయం 11 గంటలైనా తెరవకుండా తాళాలు వేసి ఉంచారు. ఆ గ్రామ పంచాయతీకి పంచాయతీ కార్యదర్శులు ఉన్నట్లా లేనట్లా ఉంటే గ్రామానికి వెళ్లి పంచాయతీ కార్యాలయంలో వెళ్లి అక్కడ ఉండి విధులు నిర్వహించాలి. మరి ఆ పంచాయతీ కార్యదర్శి ఎక్కడికి వెళ్లి తన విధులు నిర్వహిస్తున్నట్లు తెలియడం లేదని గ్రామ ప్రజలు వాపోడం జరుగుతుంది.

### పంచాయతీ కార్యదర్శి గ్రామానికి రావడమే లేదు: సర్పంచ్ గ్రామ ప్రజలు.



సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి

కట్ట కింద పల్లి గ్రామపంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహించే పంచాయతీ కార్యదర్శి గ్రామానికి ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో, ఆమె గ్రామానికి రావడమే లేదని గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వర ప్రసాద్ రెడ్డి, గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలోని పంచా యతీ కార్యాలయం ఎప్పుడు తెరుస్తారో అని, కార్యదర్శి ఎప్పుడు కార్యాలయానికి వచ్చి విధులు నిర్వహిస్తారు, ఆమె వస్తే గ్రామంలోని సమస్యలు తెలియజేయా దానికి ఎదురు చూస్తున్నామని గ్రామ ప్రజలు, అదేవిధంగా గ్రామ సర్పంచి కూడా ఆమె కార్యానికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల అధికారులు పంచాయతీ కార్యదర్శి గ్రామంలో పర్యటించి, పంచాయతీ కార్యాలయంలో ఉండి విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

06ATP27_06ATP27.qxd 30-12-2025 PM 10:31 Page 1



## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

అగళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ముక్కోటి ఏకాదశిని పురస్కరించు కుని అగళి మండలంలో వైష్ణవ దేవాలయాలను శోభాయ మానంగా అలంకరించారు. అగళి రంగనాథ స్వామి మూల విరాట్‌ను వేకువజాము నుంచే వివిధ అభిషేకాలు నిర్వహిం చారు. రంగురంగు పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. బ్రాహ్మణ వీధి మొత్తాన్ని విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా అలంకరించారు. ఉత్తర ద్వార దర్శనం నిమిత్తం శ్రీదేవి, భూదేవి శ్రీ రంగనాథస్వామిని వివిధ ఆభరణాలతో, వివిధ రకాల పూలతో అలంకరించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి ఆశీస్సులను పొందారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రత్యేకంగా అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. అదే విధంగా కన్యక పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేకంగా ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని పంచామృతాభిషేకం నిర్వహించి భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారికి విశేషమైన పూజలు, హారతులు నిర్వహించారు. అలాగే సీతారామలక్ష్మణాంజినేయస్వామి మూల విరాట్‌లను వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు పోటీలు పడ్డారు. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామితోపాటు రామ, సీత లక్ష్మణ ఆంజినేయస్వామి ఉత్సవ విగ్రహాలను ఉత్తర ద్వారం ద్వారా ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం చేయించారు. మహామంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ముక్కోటి ఏకాదశ సందర్భంగా భక్తులు వేకువ జాము నుంచే వైష్ణవ దేవాలయాకలు ఉక్యూ కట్టారు. ఎక్కడో ఒక చోట ఏ దేవాలయంలోనైనా ఉత్తర ద్వార దర్శనం చేస్తే అన్ని శుభాలు కలుగుతాయని, మంచి జరుగుతుందని ఆరోగ్యం సిద్దిస్తు ందని, అష్టఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం, ప్రత్యేకంగా ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

## మోక్షానికి రాజమార్గం.. వైకుంఠ ఏకాదశి...

### వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..

మడకశిర టౌన్ డిసెంబర్ 30 ప్రభాతవార్త





ఉత్తర ద్వారా వాకిలిలో దర్శనమిస్తున్న శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామిని వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ



శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకోవడానికి భక్తులు క్యూ లైన్ లో ఉన్న దృశ్యం

వైకుంఠ ఏకాదశి హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా భావించబ డుతుందని శ్రీ కోట లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు రవి స్వామి తెలిపారు. మంగళవారం మడకశిర పట్టణంలో శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వేకువజామ నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి వివిధ రకాల పూలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారా దర్శనం భక్తులకు ఏర్పాటు చేశారు. అదేవిధంగా నీలకంఠా పురం గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో.అయ్యప్ప స్వామి. దేవాలయం సాయిబాబా దేవాలయం. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయాలలో. భక్తులు వెళ్లి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. సామాన్యంగా ప్రతి మానవుడు తన జీవిత లక్ష్యంగా మోక్షాన్ని కోరుకుంటూ అనేక మార్గాలను అన్వేషిస్తూ ఉంటారు. మోక్షాన్ని పొందాలనే ఆకాంక్షతో యజ్ఞాలు, యాగాలు, పూజా కార్యక్రమాలు, వ్రతాలు, హోమాలు వంటి అనేక ఆధ్యాత్మిక సాధనలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. అయితే ఆ మోక్షాన్ని పొందటం అంత సులభం కాదని ఆయన స్పష్టంచేశారు.మోక్షం అంటే శరీర బంధనాల నుంచి జీవుడు విముక్తి పొందడమని, జన్మ-మరణ చక్రం నుంచి విడుదల కావడమే మోక్షానికి అసలైన అర్థమని అర్చకులు రవి స్వామి వివరించారు. ఈ విముక్తి కోసం జీవుడు అనేక జన్మలపాటు ప్రయత్నాలు చేస్తూ ఉంటాడన్నారు. మోక్షాన్ని పొందాలంటే పరమపదమైన వైకుంఠానికి చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఆ వైకుంఠం దేవతలకే దుర్లభమైన లోకమని, సామాన్యులకు అక్కడికి చేరుకోవడం ఎంతో కష్టసాధ్యమని అన్నారు.ఏదైనా లక్ష్యాన్ని సాధించాలంటే దారిలో ఎన్నో అడ్డంకులు, కష్టాలు ఎదురవుతాయని, మోక్ష మార్గం అంతే క్లిష్టమైందని ఆయన వ్యాఖ్యానించారు. కానీ ఆ కష్టసాధ్యమైన మోక్ష మార్గాన్ని సులభతరం చేసే విశిష్టమైన రోజు వైకుంఠ ఏకాదశి అని వివరించారు. ఈ రోజు భక్తులు ఉత్తర ద్వారం ద్వారా శ్రీమన్నారాయణుని దర్శించుకోవడం ద్వారా మోక్ష ఫలితాన్ని పొందుతారని శాస్త్రాలు చెబుతున్నాయన్నారు.వైకుంఠ ఏకాదశి నాడు ఆలయాలలో ఉత్తర ద్వారాన్ని ప్రత్యేకంగా తెరిచి ఉంచడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ ఉత్తర ద్వారం వైకుంఠానికి ప్రతీకగా భావిస్తారని, ఆ ద్వారం గుండా స్వామివారిని దర్శించుకునే ప్రతి భక్తునికి మోక్షాన్ని ప్రసాదించే శక్తి ఆ రోజుకు ఉందని విశ్వాసమన్నారు. జాతి, కులం, ధనిక-పేద అనే తేడా లేకుండా ప్రతి జీవుడికీ ఈ రోజు మోక్ష ద్వారం తెరవబడుతుందనే ఉద్దేశంతోనే వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రవి స్వామి.రఘు స్వామి. ఆలయ కమిటీ సభ్యులు గోపాల్ కృష్ణ. మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు సతీమణి రాధమ్మ. వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ. జిల్లా ప్రచార కార్యదర్శి నాగేంద్ర. కౌన్సిలర్లు ఉమాశంకర్. మేఘన రమేష్. శ్రీనివాసులు. వైయస్సార్ సిపి నాయకులు.కాంగ్రెస్ పార్టీ నాయకులు. మహిళలు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టనడుకులో10 మేకలను ఎత్తుకెళ్లిన దొంగలు ఆవేదనలో మేకల కాపరులు

అమరాపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలో చిట్టనడుకు గ్రామానికి చెందిన మేకల కాపరి నాగరాజు ఇంటి ఆవరణంలో ఏర్పాటు చేసిన మేకల మందలో నుంచి 10 పెద్ద మేకలను అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం దొందలించుకుని వెళ్లినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. దీని ద్వారా దాదాపు ఒకటిన్నర లక్ష రూపాయలు విలువగల మేకలు దొంగతనానికి గురి అయినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి ఆవరణంలోనే నిద్రిస్తుండగా ఇలాంటి సంఘటన జరిగిందని పేర్కొన్నాడు.అదేవిధంగా హలుకూరు గ్రామంలో నాగమ్మ అనే మహిళకాపరి ఇంటి ముందు ఉన్న ఒక మేకపోతును సోమవారం అర్ధరాత్రి సమయంలో దొంగలు ఎత్తుకొని వెళ్ళినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీని విలువ దాదాపు 15 వేల రూపాయల దాకా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. చుట్టుప్రక్కల ప్రాంతాల్లో మరియు మార్కెట్లలో కూడా వెతికినట్లు మేకల కాపరులు తెలిపారు. కష్టార్జితంతో పెంచి పోషించిన మేకలను దొంగలు ఎత్తుకొని పోవడంతో కాపర్లు కన్నీరు దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దీనిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ లేని కారణంగా మేకలు గొర్రెలను దొంగలు ఎత్తుకెళ్తున్నట్లు, అదేవిధంగా రైతుల పొలాల్లో కేబుల్ వైర్లు వివిధ సామాగ్రిలు చోరీ అవుతున్న పట్టించుకొనే నాథుడు కరువైనారు. రాత్రి వేళల్లో అమరాపురం పట్టణంలో దొంగతనాలు జరుగుతున్న తగిన చర్యలను తీసుకోకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడానికి కూడా ప్రజలు వెనుకంజ వేస్తున్నట్లు చర్చించుకోవడం గమనార్హం.

## మున్సిపల్ వర్కర్లకు పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించాలి

### సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి

పెనుకొండ డిసెంబర్ 30 (ప్రభాతవార్త)



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

మూడు నెలల నుండి పెండింగ్ ఉన్న మున్సిపల్ వర్కర్ల జీతాలు చెల్లించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ కి మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ కార్యదర్శి లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు బాబావలి మాట్లాడుతూ కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని , సర్వీస్ లో చనిపోయినటువంటి కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, డెత్ బెనిఫిట్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వారి దృష్టికి తీసుకొని వెళ్లగా కమిషనర్ స్పందిస్తూ జీతాల విషయం చనిపోయిన కార్మికుల్లో కుటుంబంలో ఒకరికి ఉద్యోగ కల్పనలో భాగంగా కౌన్సిల్లో తీర్మానం చేయడం జరిగిందని తెలియజేసారు.ఈ సందర్బంగా నాయకులు కార్మికులు కమిషనర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వెంకటేష్ సూరి,అశ్విని,నాగలక్ష్మి, రామాంజమ్మ,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు

వజ్రకరూరు డిసెంబర్ 30 ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి పర్వది నాన్ని పురస్కరించుకొని మండ ల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారా యణ దేవాలయంలో విశేష పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. ఆలయ అర్చకులు శ్రీ ఆదిశేష శర్మ ఆధ్వర్యంలో మూలవిరాట్ కు అభిషేక, అర్చనాధులు నిర్వహించారు. తులసి మాలలు, వివిధ రకాల పుష్పాల తో స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంక రించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. వైకుంఠ ద్వార దర్శనం ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అని కూడా పిలుస్తారని నేటి ఒక్కరోజు ఉపవాసం సంవత్సర ఏకాదశి ఉపవాసం వ్రత ఫలితాన్ని ఇస్తుందని ఆయన తెలిపారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

## ట్రాన్స్ ఫార్మర్లోని కాపర్వైరు చోరీ

బత్తలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ధ్వంసం చేసిన ట్రాన్స్ఫార్మర్ను పరిశీలిస్తున్న ఏఈ

మండల కేంద్రమైన బత్తలపల్లిలో ట్రాన్స్ ఫార్మర్స్ను మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులుధ్వంసం చేసి అందులోని కాపర్వైరును ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రి పక్కన గల ఎయిర్టెల్ టవర్ వద్ద టవర్ కోసం ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్ ఫార్మరు గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ స్తంభం మీద నుంచి కిందకు దించి ట్రాన్స్ ఫార్మర్స్ను ధ్వంసం చేసి అందులోని 20 కేజీల కాపర్ వైరును దొంగలించుకుని పోయినట్లు తెలిపారు. దీని విలువ రూ.15,000లు ఉంటుందన్నారు. ఈ మేరకు ట్రాన్స్కో అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు వ్యవసాయ బావుల వద్ద సైతం విద్యుత్ పరికరాలను చోరీలకు పాల్పడుతున్నట్లు రైతులు వాపోయారు.

## తెదేపా ఉత్తమ కార్యకర్తలకి అవార్డుల పంట



అవార్డు అందుకుంటున్న ఉత్తమ కార్యకర్తలు

ధర్మవరం రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో నియమ నిబంధనలు క్రమశిక్షణతో పాటిస్తూ పార్టీ విజయానికి తనవంతుగా కృషి చేసినందుకు గాను కేంద్ర అమరావతి టిడిపిపార్టీ కార్యాలయం గుర్తించి ఉత్తమ కార్యకర్త మెమెంటో ను మంగళవారం ఎర్రగుంట పార్టీ కార్యాలయంలో ఎంపికైన వారికి టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో రూరల్ టిడిపి నేతలు మెమెంటో ను మండలం పరిధిలోని దాదాపు 22 మంది కి అందజేశారు.. ఈ సందర్బంగా టిడిపి నేతలు మాట్లాడుతూ పార్టీ కోసం కృషి చేసినందుకు రాష్ట్రస్థాయి పార్టీ తగిన గుర్తింపు కల్పించిందని వారు వ్యక్తం చేశారు. ఉత్తమ అవార్డు గ్రహీతకు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షులు,బూత్ ఇన్చార్జీలు, యూనిట్ ఇన్చార్జీలు, ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్బంగా టిడిపి ఉత్తమ కార్యకర్తలు మాట్లాడుతూ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో పార్టీ ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా మొదటి స్థానం వచ్చేలా ప్రయత్నం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గొట్లూరు సహకార సంఘం చైర్మన్ మేకల రామాంజనేయులు, మండల కన్వీనర్ లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి విజయసారథి, తెలుగు మహిళా నాయకులు వెంకట లక్ష్మమ్మ, ఏలుకుంట్ల రమణ ,మోపూరి రామ్మోహన్, తిరువీధుల రవీంద్ర, పోతుకుంట రవి, భాస్కర్ రెడ్డి,మల్లేనిపల్లి చంద్ర, గొట్లూరు చిరంజీవి, అమరేంద్ర, ఐ టి డి పి రాము, నారా పురుషోత్తం , తదితరులు పాల్గొన్నారు

## కిటకిటలాడిన వెంకటేశ్వరుని ఆలయాలు

సోమందేపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని వెంకటేశ్వరుని ఆలయాలలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన భక్తులతో కిటకిటలాడే మంగళవారం పట్టణంలోని పాత ఊరిలో వెలిసిన వెంకటేశుని ఆలయం కొత్తపల్లి క్రాస్ లో వెలిసిన వెంకటేశ్వరుని ఆలయం మండల వ్యాప్తంగా వెంకటేశ్వర ఆలయాలలో భక్తులతో కిటకిటలాడే వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం నుండి భక్తాదులు ఉపవాసాలతో దేవాలయాలకు చేరుకొని ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తమ మొక్కలను తమ కోర్కెలను తీర్చాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నారు ఆలయాలలో తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను ఆయా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు భక్తాలు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని ఆలయ ధర్మకర్తలు అర్చకులు కమిటీ వారికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి దేవాలయంలో వేలాదిమంది భక్తులు పాల్గొనడం జరిగింది.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవంగా ముక్కోటి ఏకాదశి

-ఉత్తరద్వార దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు -శ్రీవారికి ప్రత్యేక అభిషేకాలు, విశేష అలంకరణ, పూజలు, అర్చనలు -దగ్గరుండి పర్యవేక్షించి జిల్లా ఏసీ మల్లికార్జున ప్రసాద్, ఈవో తిరుమలరెడ్డి









పెన్నహోబిళంలో ఉత్తరద్వారంవద్ద స్వామివార్లను దర్శించుకొంటున్న భక్తులు, స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు, ప్రత్యేకాలంకరణలో లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్ , ఉద్భవలక్ష్మి అమ్మవారికి పూజలు నిర్వహించిన దృశ్యం

ఉరవకొండ, డిసెంబరు 30 ప్రభాతవార్త



వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న దేవాదాయశాఖ జిల్లా ఏసీ మల్లికార్జున ప్రసాద్, ఈవో సి.ఎన్.తిరుమలరెడ్డి, సీఐ బి.మహానంది తదితరులు

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పుణ్యమాసం ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేయగా అక్కడ ఏర్పాటు చేసిన శ్రీదేవి,భూదేవిసమేత నృసింహస్వామి ఉత్సవ మూర్తులను వివిధప్రాంతాలనుండి తరలివచ్చిన భక్తులు దర్శించుకున్న అనంతరం గర్భగుడిలో ప్రత్యేకమైన పూలతో విశేషాలంకర ణలో దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహస్వామి, కొండకింద ఉద్భవలక్ష్మి అమ్మవార్ల దివ్యమంగళ స్వరూపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6గంటల నుండే ఉత్తర ద్వార దర్శనానికి భక్తులకు అనుమతివ్వగా సాయంత్రం వరకు భక్తులరద్దీ కనిపించింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది పర్యవేక్షణలో యుపీఎస్ పోలీసులతోపాటు పెన్నహోబిళం అవుట్‌పోస్టు పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు. ఇదిలా ఉండగా తాత్కాలిక హుండీ ద్వారా ఆలయానికి 4,019రూపాయలు, పూజ టికెట్ల ద్వారా 46,570రూపాయలు ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. గుమ్మేపల్లికు చెందిన దేగల ఓబులేష్ అనే భక్తుడు లక్ష్మీనరసింహస్వామి, లక్ష్మి అమ్మవారికి రెండు వెండి కిరీటాలు (1కేజీ 206 గ్రాములు) అందించారని, గుమ్మనూరుకు చెందిన కోటప్ప కుటుంబం గర్భాలయంలో ఇత్తడి తలుపులు చేయించారని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్, ఫెస్టివల్ ఆఫీసర్ మల్లికార్జున ప్రసాద్, కర్నూలు ఉప కమీషనర్ కార్యాలయం పర్యవేక్షకులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు రేగటి నాగరాజు, యేళ్ళ తిమ్మప్ప, దబ్బర గోపాల్, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆంజనేయస్వామి దేవాలయాలలో వైకుంఠ ఏకాదశి పూజల్లో పాల్గొన్న అనంతరాజు



ప్రత్యేక పూజలలో పాల్గొన్న అనంత రాజు దంపతులు

మడకశిర డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండల పరిధి లోని భక్తరపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, జిల్లడ గుంట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలలో భక్తరపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ధర్మకర్త రొళ్ల మండల జడ్పిటిసి సభ్యుడు మరియు నియోజక వర్గ కుంచిటిగ వక్కలిగ సంఘం అధ్యక్షులు అనంతరాజు సతీ సమేతంగా వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల ను అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయం లో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారంలో స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్బంగా అనంత రాజు మాట్లాడుతూ స్వామివారి కృప కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని అందరూ ఆయురారోగ్యాల తో సుఖసంతోషాల తో ఉండాలని ఆ దేవదేవుని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. వీరికి అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ మరియు ఎక్స్ పో నందు రాష్ట్ర స్థాయి కి 13 నమూనాలు ఎంపిక...

కొత్తచెరువు డిసెంబర్ 30 ప్రభాతవార్త



కెరీర్ గైడెన్స్ మరియు ఎక్స్ పో నందు మాట్లాడుతున్న అధికారులు

విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలు నిర్దేశించుకొని, కష్టపడి చదివి వాటిని అందుకునే ప్రయత్నం చేయాలి అని సమగ్ర శిక్ష ఏపీసి డాక్టర్ పి దేవరాజ్ అన్నారు. మంగళవారం కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం , కెరీర్ గైడెన్స్ మరియు ఎక్స్ పో జిల్లాస్థాయి ఎగ్జిబిషన్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించారు జిల్లా లోని అన్ని మండలాల నుండి 13 విభాగాలకు సంబంధించి 248 పైచిలుకు నమూనాలు ను 800 మంది విద్యార్థులు, ప్రదర్శించారు ఆ విద్యార్థులకు 150 మంది గైడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రతీ విభాగం నుండి మొదటి బహుమతి పొందిన 13 మంది విద్యార్థులు ఆ విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆకట్టుకున్నాయి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించి ఆవిద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం గోపాల్, రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజ్ మెంట్ యూనిట్ కో ఆర్డినేటర్ , సమగ్ర శిక్ష్మ్ఱుచాయేంద్ర కుమార్ సమగ్ర శిక్ష ఫైనాన్స్ అధికారి ఆనంద్ బాబు , జిసిడిఓ అనిత, జిల్లా సైన్స్ అధికారి తనూజ్ కుమార్, కెరీర్ గైడెన్స్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్స్, వృత్తి విద్య సమన్వయ కర్త మధు మనోహర్‌లు పాల్గొన్నారు.

## 30మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ధర్మవరంటౌన్, డిసెంబరు 30 ప్రభాతవార్త



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న టీడీపీ నాయకులు

నియోజకవర్గ వ్యాప్తంగా పలు రకాల జబ్బులకు ప్రైవేటు ఆస్పత్రిలలో చికిత్సలు పొందిన వారికి స్థానిక ఎర్రగుంట్ల టీడీపీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 30 మంది లబ్దిదారులకు రూ.15.78 లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను టీడీపీ నాయకులు పంపిణీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఎన్టీఆర్ వైద్యసేవలో లేని కొన్ని జబ్బులకు సకాలంలో వైద్యం అందక చాలా మంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకుని సీఎం చంద్రబాబు ఎంతో ఉదారంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నామన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

గుడిబండ డిసెంబర్ 30 ప్రభాతవార్త



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించారు.ఈ క్రమంలో పద్మావతి,అలువేలుమంగమ్మ సమేతంగా కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఉత్తరద్వారం దర్శనానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.ఉత్తరద్వారం దర్శనం చేసుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.తదనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్,ఎపిఒ జగదీష్, టెక్నికల్ అసిస్టెంట్లు లోకేష్, తిరుమలగౌడ్, ఈరన్న, శ్రీకాంత్, మారుతి, చిరంజీవి, లోకేష్,హేమావతి గంగాధర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## 7 మంది జూదరులు అరెస్టు

రామగిరి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



పట్టుబడ్డ వారితో పోలీసులు

ఏటి గడ్డ, తిమ్మాపురం గ్రామం, ఎంసి పల్లి పంచాయతీ పరిధిలో జూదం ఆడుతున్నారనే సమాచారం మేరకు రైడ్ నిర్వహించగా మొత్తం 7 మంది వ్యక్తులు జూదంలో పాల్గొంటూ పట్టుబడ్డారని పోలీసులు తెలిపారు. రైడ్ సందర్భంగా అక్కడి నుంచి 12 మోటార్ వాహనాలు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే నగదు మొత్తం 5,370/ కూడా స్వాధీనం చేయబడింది. ఈ సందర్భంగా పట్టుబడిన జూదగాళ్లకు పోలీసుల తరఫున కఠిన హెచ్చరిక ఇవ్వబడింది. ఇకపై జూదం వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలియజేయబడింది. అలాగే గ్రామంలో జూదం మరియు ఇతర సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని, ప్రజలు శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులకు సహకరించాలని సూచించబడింది.

## సజావుగా మున్సిపల్ కౌన్సిల్ మీట్



చైర్‌పర్సన్ కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం మంగళవారం చైర్‌పర్సన్ వన్నూర్‌బీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యల గురించి కౌన్సిలర్లు ప్రస్తావించారు. వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని కమీషనర్ జబ్బార్‌మియా హామీ ఇచ్చారు. అనంతరం అజెండా మేరకు పలు అభివృద్ధి పనులకు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం పురస్కరించుకుని, చైర్‌పర్సన్, కమీషనర్ కేక్ కట్ చేశారు. ప్రజలు సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ వరలక్ష్మియాదవ్, కౌన్సిలర్లు నజీర్, సులోచన, అరవింద్, వరదరాజులు, రమణ, డిఈ హేమచంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల నియామకంపై పునరాలోచించాలి

-దశాబ్దాల కాలం వారు చేసిన సేవలను గుర్తించండి

-డబ్బులు వసూలు చేసినట్లు అధికారులపై ఆరోపణలు ఉన్నాయి

-దయచేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దు

గుంతకల్లు, డిసెంబర్ 30 ప్రభాతవార్త



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కుమార్‌గౌడ్

ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు 8 మంది నియామకంపై పునరాలోచించాలని టీడీపీ కౌన్సిలర్ పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. దశాబ్దాల పాటు సేవ చేసిన వారిని కాదని, ఇతరులను నియమించడం సరికాదన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ భవాని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక జీవో లేకపోయినా గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీని అనుసరించి కార్మిక కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. అధికారులు 8 మంది కార్మికుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. దయచేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దని ఆయన కోరారు. వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల నియామకాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ విషయంపై ఆర్డీ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కుక్కలు పట్టే విషయంలో ముందస్తు సమాచారం ఇవ్వాలని కౌన్సిలర్ వీరాంజనేయులు అన్నారు. వినాయక కన్‌స్ట్రక్షన్స్ రాజు పనులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కౌన్సిలర్ కృపాకర్ వాపోయారు. పనులు చేయనప్పుడు సంబంధిత కాంట్రాక్టర్ టెండర్లు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీలను సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. అంతకుముందు కమీషనర్, చైర్ పర్సన్ కౌన్సిలర్లతో కలిసి కేక్ కట్ చేసి ముందస్తు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సమావేశంలో కమీషనర్ నయీమ్‌అహమ్మద్, అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీదేవి, ఎంఈ ఇంతియాజ్‌అలీ, మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు, డీఈలు షబానా, రవిప్రకాష్‌నాయుడు, ఆర్ఐ ఎర్రిస్వామి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ మహబూబ్‌బాషా, ఏఈలు హరికృష్ణ, సుదర్శన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్ర బ్యాడ్జీలు ధరించి ఎన్‌ఎంయూఏ కార్మికుల నిరసన

**- యాజమాన్యం 32 డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్**

ఉరవకొండ, డిసెంబరు 30 ప్రభాతవార్త


ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఎన్‌ఎంయూఏ యూనియన్ సభ్యులు

ఎన్‌ఎంయూఏ కడప జోన్-4 కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఉరవకొండ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న యూనియన్ కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ డిపో సెక్రెటరీ ఎం.నారాయణస్వామి మాట్లాడుతూ కడప జోన్ పరిధిలోని సిబ్బంది అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని 32 డిమాండ్లతో ఈనెల 22న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించగా వాటిని పరిష్కరించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. ఈ క్రమంలోనే జోనల్ కమిటీ పిలుపు మేరకు రెండు రోజులపాటు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ విధులకు హాజరు కావడం జరుగుతోందని వివరించారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు పోటీలు

-కరపత్రాలను విడుదల చేసిన ఆయుర్ ప్రతినిధులు

ఉరవకొండ, డిసెంబరు 30 ప్రభాతవార్త


కరపత్రాలు విడుదల చేస్తున్న ఆయుర్ ప్రతినిధులు

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా 2026 జనవరి 12వ తేదీన ఆయుర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయుర్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటికొండ వెంకట్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనం ప్రాంగణంలో వివేకానంద జయంతి వేడుకల కరపత్రాలను వివిధ సంస్థల ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. జూనియర్ విభాగంలో 4,5,6,7 తరగతులు, సీనియర్ విభాగంలో 8,9,10 తరగతులు, సూపర్ సీనియర్ విభాగంలో ఇంటర్, డిగ్రీ ఆపైన విద్యార్థులకు పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో పోటీలు జరుగుతాయన్నారు. 'విశ్వశాంతికి భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పాత్ర' అనే అంశంపై వక్తృత్వ, 'స్వామి వివేకానంద జీవిత చరిత్ర/జాగృతపరిచే హితవాక్యములు' అనే అంశంపై వ్యాసరచన, చికాగో ప్రసంగం వేషధారణతో పాటు ఆమెరికాలోని చికాగో నగరంలో స్వామి చేసిన ప్రసంగంపై 'వేషధారణ-చికాగో ప్రసంగం' పోటీ జరుగుతుందన్నారు. వీటితోపాటు యోగాసన, ధ్యానం యూత్ ఐకాన్ పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో గెలుపొంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించడం జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు టి.గణేష్‌బాబు, సాదు విక్రమ్, ఆయుర్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, బ్రహ్మకుమారి పుష్ప అక్క, సునీత, శైలజ, ఎర్రిస్వామి, వెంకటేశులు, సురేంద్ర, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో హద్దులు మీరితే చర్యలు తప్పవు

-ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ బి.మహానంది

ఉరవకొండ, డిసెంబరు 30 ప్రభాతవార్త


ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది

2026 నూతన సంవత్సరం ఆరంభ వేడుకల్లో ఎవరైనా హద్దులు మీరి ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐబి.మహానంది స్పష్టం చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. ఎవరూ అల్లర్లు చేయరాదని ముఖ్యంగా మద్యం తాగి ద్విచక్రవాహనాల్లో తిరగరాదన్నారు. బుధవారం పట్టణంలో పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగులు జరుగుతాయని ఆ సమయంలో ఎవరైనా మద్యం తాగి ద్విచక్రవాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి మీద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామన్నారు. మద్యం తాగి ద్విచక్రవాహనాలు నడిపితే వారం రోజుల జైలుశిక్ష లేదా 10వేల రూపాయలు అపరాధ రుసం వసూళు జరుగుతుందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు స్పోర్ట్స్ బైకులు ఇచ్చి న్యూ ఇయర్ వేడుకలకు పంపవద్దని సీఐ కోరారు.

# వెంకటేశ్వరస్వామి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గాభవాని

-వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

ఉరవకొండ, డిసెంబరు 30 ప్రభాతవార్త



పట్టణంలోని స్థానిక దుర్గా భవాని ఆలయంలో అమ్మవారు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పుష్యమాసం ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వరస్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రాతఃకాలంలో అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు నిర్వహించిన అనంతరం వెంకటేశ్వరస్వామి ఆకారంలో ప్రత్యేకంగా అలంకరించగా వందలాది మంది భక్తులు స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ వారికి తీర్థ ప్రసాదాలు అందజేసింది.

# ఉరవకొండలో యుఎఫ్‌బీయు ఆధ్వర్యంలో ఉద్యోగుల ధర్నా

-ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలని డిమాండ్

ఉరవకొండ, డిసెంబరు 30 ప్రభాతవార్త



ఉరవకొండలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి ముందు యుఎఫ్‌బీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

బ్యాకింగ్ రంగంలో ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుఎఫ్‌బీయు (యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్) ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ ముందు వివిధ బ్యాంకుల ఉద్యోగులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 11, 12వ వేతన ఒప్పందాలలో అంగీకరించినప్పటికీ అమలులో జాప్యం జరుగుతోందన్నారు. వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయడంవల్ల ఉద్యోగులపై పనిభారం, ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీబీఈ వైస్ ప్రసిడెంట్ ఖాధర్‌భాష, ఎస్‌బీఐ బ్యాంక్ సెక్రెటరీలు వినోద్, కాశీనాథ్, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధి శ్రీకాంత్, కెనరా బ్యాంకు దుర్గా శివప్రసాద్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# విప్‌ను ఉల్లంఘించిన కౌన్సిలర్లపై అనర్హత వేటు వేయండి

మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త


ఆర్డీవో కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో పార్టీ విప్‌ను ఉల్లంఘించిన కౌన్సిలర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని అనర్హత వేటు వేయాలని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం ఎకాపా సమన్వయకర్త తలారి రంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కళ్యాణదుర్గంలోని ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి (ఆర్డీవో) వసంత బాబును కలిసి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో భాగంగా పార్టీ జారీ చేసిన అధికారిక విప్‌ను కొందరు కౌన్సిలర్లు బేఖాతరు చేశారని విమర్శించారు. నిబంధనల ప్రకారం విప్‌ను ఉల్లంఘించిన వారిపై అనర్హత వేటు వేయాలని కోరారు. ఒకవేళ ఎన్నికల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతామని హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు వివిధ మండలాల కన్వీనర్లు పార్టీ లీగల్ సెల్ నాయకులు, వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉరవకొండలో భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పర్వదినం

-వైష్ణవాలయాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగిన ఉత్తర ద్వార దర్శనాలు

ఉరవకొండ, డిసెంబరు 30 ప్రభాతవార్త


వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి బారులుతీరిన భక్తులు


ప్రత్యేకాలంకరణలో వెంకటేశ్వరస్వామి మూలవిరాట్, వేణుగోపాలస్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పుష్య మాసం ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ కొనసాగాయి. పట్టణంలోని వైష్ణవాలయాలతోపాటు ఇతర ఆలయాల్లోనూ భక్తులకు ఉత్తర ద్వార దర్శనాలు కల్పించారు. పట్టణంలోని స్థానిక 10వ వార్డు భద్రప్ప బావివద్దగల లక్ష్మివెంకటేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారు జామున 5 గంటల నుండే ఉత్తర వైకుంఠ ద్వారా దర్శన కార్యక్రమం కొనసాగింది. అనంతరం సుప్రభాత సేవలో భక్తులచే క్షీరాభిషేకం జరుగగా అనంతరం లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారికి పంచామృత, గంధాభిషేకాలు కొనసాగాయి. స్థానిక బ్రాహ్మణ వీధిలోని పాండురంగస్వామి, విఠల్ రుక్మిణీ, జాతీయ రహదారికి పక్కనగల వేణుగోపాలస్వామి ఆలయాలకు తెల్లవారుజాము నుండే భక్తుల తాకిడి అధికంగా కనిపించగా రాత్రి వరకు రద్దీ కొనసాగింది. ఉదయం అర్చకులు సాయిక్రిష్ణ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ మొదలు విశేష అలంకరణలు, పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గీతాప్రచారకులు దివాకర్, చంద్రశేఖర్ బృందంచే గీతాపారాయణం కొనసాగింది. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివార్లను దర్శించుకోవడానికి వందలాది మంది భక్తులు తరలిరావడం కనిపించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు టెంకాయల గణేష్‌బాబు, కృష్ణ, గోపీకృష్ణ, హనుమప్ప, సుధాకర్, అజయ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. మధ్యాన్నం వివిధ ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి.

# సహకార సంఘంలో బంగారు పై రుణాలను సద్వినియోగం చేసుకోండి

సహకార సంఘం అధ్యక్షుడు గణేష్

అమరాపురం డిసెంబర్ 30 ప్రబాతవార్త


సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ దృశ్యం

అమరాపురం మండల పరిధిలో ఉన్న ల ఏడి సీసీ బ్యాంకులో ఖాతాలు కలిగి ఉన్న రైతులు, వ్యాపారస్తులు బంగారుపై రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో అధ్యక్షులు గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడీసీసీబ్యాంకు నందు ఒక గ్రామ బంగారంపై 8 వేల రూపాయలు, 11 మరియు 9 అందుబాటులో ఉన్నాయని కావున మండలంలోని ఎడిసిసి బ్యాంకు ఖాతాదారులు వ్యాపారస్తులు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో అధ్యక్షులు ఎన్ గణేష్ తెలిపారు..

# చెత్త రహిత గ్రామాలే లక్ష్యం..!

ఎంపీడీవో సాయి మనోహర్

ధర్మవరం రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సాయి మనోహర్

ధర్మవరం మండలంలో గ్రామాలను సంపూర్ణంగా పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం ను అమలు చేస్తున్నట్లు ధర్మవరం మండల అభివృద్ధి అధికారి సాయి మనోహర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం డిసెంబర్ 26 నుండి నుండి జనవరి 4వ తేదీ వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో చెత్త కుప్పల తొలగింపు, పాత చెత్త (లెగసీ వేస్ట్)ను పూర్తిగా నివారించడం, తడి-పొడి చెత్త వేర్పాటు, శాస్త్రీయ ఘన వ్యర్థాల నిర్వహణ, వర్మికంపోస్టు తయారీ, రహదారుల పక్కన ఉన్న పశువుల పేడ కుప్పల తొలగింపు, చెరువులు, కాలువలు వంటి నీటి వనరుల చుట్టూ పరిశుభ్రత చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా జనవరి 5వ తేదీన ప్రత్యేక గ్రామ సభ ను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభ యొక్క ప్రధాన అంశం చెత్త రహిత గ్రామ పంచాయతీ గా ఉండనుందని, అర్హత సాధించిన గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని తెలిపారు. ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామాలను సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఆస్తులను కాపాడండి

ప్రజా సంఘాల వినతి పత్రం అందజేత

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గంలోని ఇందిరమ్మ కాలనీలోని ప్రభుత్వఆసుపత్రి స్థలాన్ని కబ్జా చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రజా సంఘం నాయకులు మంగళవారం ఆర్డీవో కార్యాలయంలోని ఏవో చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వ ఆస్తులను అక్రమంగా ఆక్రమించుకొని లక్షల్లో అమ్ముకొని సంపాదించుకుంటున్నారని ప్రభుత్వానికి ప్రజలకు నష్టాన్ని మిగులుస్తున్నారని రెవెన్యూ అధికారులు ఇలాంటివి మరలా పునామృతం కాకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలో ఇందిరమ్మ కాలనీ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఉన్న 499 సర్వే నంబరు గల భూమినీ సుమారు 30 సెంట్లు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆస్పత్రి స్థలాన్ని కబ్జా చేసిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం ఆస్తులను కబ్జా కాకుండా చూడవలసిన అవసరం ప్రభుత్వ అధికారులకు ఉందని ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని గుర్తించి వాటి పైన నిఘా వేసి రక్షించాలని కోరారు ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలమప్ప ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగభూషణ ఎమ్మార్పీఎస్ తిప్పేస్వామి మల్లికార్జున తదితరులు ఉన్నారు.

# పనిచేసే కార్యకర్తలను పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుంది

బత్తలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త


టిడిపి కార్యకర్తలకు ప్రశంస పత్రాలు అందజేస్తున్న దృశ్యం

తెలుగు దేశం పార్టీ ని అన్ని రకాల మెరుగుపరిచేందుకు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ సాయశక్తుల కృషిచేసిన నాయకులకు కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ప్రశంస పత్రాలు అందజేసిందని మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ధర్మవరం నియోజకవర్గము ఎర్రగుంట సర్కిల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందు ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి లకు,అదేవిధంగా బూత్ కన్వీనర్లకు ప్రశంసా పత్రాలతో కూడిన మెమెంటో లను అందజేశారు. వారి ప్రతిభను ఆదారంగా చేసుకొని అధిష్టానం గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జులు నెట్టెం రమణ, కాకర్ల సురేంద్ర, చల్లా శ్రీనివాసులు, ముల్లగూరు అయ్యప్ప, ముల్లగూరు గోపాల్, టి పి డబ్ల్యు జెనరల్ సెక్రటరీ హేమంత్ రెడ్డి, ఉత్తమ యూనిట్ ఇంచార్జ్ గా, బి ఎల్ ఓలుగా ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిలో యూనిట్ ఇంచార్జ్ చల్లా నాయుడు, గడిపూటి రమేష్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మాతంగి హరి, చల్లా రవి, దురగమప్ప, డీలర్ కృష్ణయ్య, బత్తిని కొండన్న, నక్క శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా నిలుద్దాం...!

ధర్మవరం రూరల్ డిసెంబర్ 30 ప్రభాతవార్త


పదవీ విరమణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రతి అన్నదాతను ఆప్యాయంగా పలకరిస్తూ... వారి మధ్య చేదోడు, వాదోడుగాఉంటూసూచనలు, సలహాలు అందిస్తూ అన్నదాత ప్రగతి కోసం అధికారులు కృషి చేయాలని పదవి విరమణ ఉద్యోగి పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు లాలం అప్పల నాయుడు సహోద్యోగులకు సూచించారు. మంగళవారం ధర్మవరం పట్టణంలోని పట్టు పరిశ్రమ కార్యాలయంలో పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు లాలం అప్పల నాయుడు పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి డిఎస్ఓ శోభారాణి, హిందూపురం డిడి ఉమామహేశ్వర్, కదిరి ఏడి వెంకట స్వామి నాయక్, ఉద్యోగ సంఘ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉద్యోగ విరమణ అందరికీ సహజం.. కానీ విధుల్లో ఉన్నప్పుడు ఎంతమందికి ప్రయోజకరమైన పనులు చేశామన్నదే ముఖ్యమన్నారు. ఒక అధికారి ప్రజల నుంచి మన్ననలో పొందాలంటే ప్రభుత్వానికి ప్రజలకు అధికారి వారధిగా నిలిచి అన్ని సంక్షేమ పథకాలు ఫలాలు సక్రమంగా అందించినప్పుడు ప్రజల నుంచి గుర్తింపు వస్తుందన్నారు. రైతుల సంక్షేమం కోసం పట్టు శాఖాధికారులు కృషి చేయాలని కోరారు. క్రమశిక్షణతో పట్టు పరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు సహోద్యోగులకు తెలియనటువంటి ఎన్నో విషయాలను అవగాహన కల్పించారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన పట్టు పరిశ్రమ సహాయ సంచాలకులు లాలం అప్పలనాయుడు దంపతులను ఘనంగా సన్మానం, చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారి రాజేశ్వరి సీనియర్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, ఓబులేసు,జావీద్ భాషా, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెనుకొండలో భక్తిశ్రద్ధలతో వైకుంఠ ముక్కోటి ఏకాదశి

పెనుకొండ డిసెంబర్ 30 (ప్రభాతవార్త)


ఉత్తరద్వారంలో దర్శనమిస్తున్న వెంకటేశ్వర స్వామి

ముక్కోటి/వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం పెనుకొండ పట్టణంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం లో ఉత్తరద్వార దర్శనం ఆలయ అభివృద్ధి కమిటీ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా


దేవాలయం వద్ద బారులు తీరిన భక్తులు

వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉత్తరద్వారా దర్శనమునకు భక్తులు మంగళవారం తెల్లవారు జాము నుండి బారులు తీరారు. కిక్కిరిసిన భక్తులతో వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. వేద పండితులు మంత్రాచరణలతో మంగళ హారతులతో ఉత్తర ద్వార దర్శనం చేసుకుని భక్తులు పరవశించారు. హరి నారాయణ స్మరణతో స్వామిని దర్శించుకున్న భక్తులకు ఆలయకమిటీ తీర్థప్రసాదములు అందజేశారు. ఉత్తర ద్వార దర్శనానికి వచ్చిన భక్తులు వివిధ దేవాలయాలలో భక్తిశ్రద్ధలతోపూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన పలువురు అధికారులు, రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు ప్రజలు పెద్ద ఎత్తున ఉత్తర ద్వార దర్శనంలో పాల్గొనీ స్వామివారిని దర్శించుకున్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

అమరాపురం డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండల కేంద్రంలో పురాతన కాలంనాటి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు మంగళవారం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి తెల్లవారుజామున ఆలయ అర్చకులు అభిషేకం అర్చనలతో పాటు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా, ట్రెజరర్ బాలాజీ, జాయింట్ సెక్రెటరీ రఘు తదితరులు పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు విశేష పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సంజీవ రత్నమ్మ కొత్తూరు విశ్వనాథయ్య జ్ఞాపకార్థంగా శ్రీదేవి శ్రీ కొత్తూరు సత్యనారాయణ కుటుంబ సభ్యులచే సేవా కార్యక్రమాలను నిర్వహించగా, లడ్డు ప్రసాదం సేవాకర్తలుయశోదమ్మ శ్రీరామ్ భరతరాజు కుటుంబ సభ్యులచే విచ్చేసిన భక్తులకు పంపిణీ చేశారు. భక్తులు స్వామివారి ప్రత్యేక పూజల్లో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక దర్శనాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎం. బి.అశోక్, రాము, వాదిరాజు, శ్రీధర్, వినూత్, సిద్దేశ్వర, అజయ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సాయిబాబా దేవాలయం లో కూడా వైకుంఠ ఏకాదశి కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్రం శ్రీ క్షేత్రం బడమారనహల్లి శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి టిడిపి యువ నాయకుడు తమ్మడేపల్లి హనుమంతరాయ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బత్తలపల్లి డిసెంబర్30 ప్రభాతవార్త


లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన మండలంలోని పలువురికి చెక్కులు పంపిణీ చేసిన మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి పంపిణీ చేశాను. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యం పాలైన వారికి ఈ నగదు ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుమడుగు గ్రామానికి చెందిన బోయ వెంగమునికి రూ. 1,22,500ల చెక్కు, బత్తలపల్లి హెడ్ క్వార్టర్ నివాసి బోయపాటి రామమూర్తికి రూ. 43,350ల చెక్కును, మాల్యవంతం పంచాయతి యూనిట్ ఇంచార్జ్ ఎం చెర్లోపల్లి గ్రామానికి చెందిన చిట్రా నాగభూషణకు 20,000 రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో కన్వీనర్ నారాయణ రెడ్డి, క్లస్టర్ నెట్టెం రమణ, గిశిజూ జనరల్ సెక్రటరీ హేమంత్ రెడ్డి, ముళ్ళగురి గోపాల్, దేరంగుల హరి, చల్లా నాయుడు, కప్పల బాలకృష్ణ, చల్లా లోకనాత్ పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు


విశేష పూజలందుకుంటున్న లక్ష్మీవెంకటేశ్వరుడు


దంపెట్లలో విశేష పూజలందుకుంటున్న చెన్నకేశవ స్వామి


ఉత్తర ద్వారం వద్ద స్వామి వారి విగ్రహాలు కింద వెలుతున్న భక్తులు


కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్న ఏపీ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్, మౌళిక వసతుల డైరెక్టర్ గోనుగుంట్ల విజయ్‌కుమార్

బత్తలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కుటుంబసభ్యులతోఆయా గ్రామాలలోని దేవాలయాలకు వెళ్లి పూజా కార్యక్రమాలలో మునిగిపోయారు. మంగళవారం ఉదయమే స్నానాలు చేసి భక్తిశ్రద్ధలతో దేవతామూర్తులను దర్శించారు. మండలంలోని పోట్లమర్రి ఆంజనేయ స్వామి, శివాలయం, ముష్టూరు శివాలయం, ఆంజనేయస్వామి," గంటాపురం అప్పస్వామి. సంజీవపురం సమీపంలోని కాటికోటేశ్వరుని క్షేత్రం. సంఘమేశ్వర క్షేత్రం, దంపెట్ల చెన్నకేశవాలయం, డి.చెర్లోపల్లి సిద్దేశ్వరాలయం, జ్వాలాపురం లక్ష్మీనరసింహ దేవాలయం, రామాపురం, మాల్యవంతం వీరనారాయణస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బత్తలపల్లి, రామాపురంలోని షిర్డీసాయి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలు అందజేశారు. ఆయా దేవాలయాలలో తెల్లవారుజా మున 4 గంటలకే స్వామి వారికి అభిషేకం. అలంకార సేవ, వివిద రకాల పూజా కార్యక్రమాలను నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. ముష్టూరు శివాలయంలోనూ, దంపెట్ల చెన్నకేశవ ఆలయం లోనూ, బత్తలపల్లి శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఆనంతరం అర్చకులు రామకృష్ణ చార్యులు. ఆలయ కమిటి అధ్యక్షులు ద్రాక్షాయణి, శ్రీనివాసాచార్యులు ముక్కోటి ఏకాదశి విశిష్టతను భక్తులకు వివరించారు. పోట్లమర్రి ఆంజనేయస్వామి దేవాలయంలో తెల్లవార్లు మేల్కొని భజనలు చేయనున్నట్లు తెలిపారు. ఏపీ రాష్ట్ర ఆర్బన్ ఫైనాన్స్ కార్పోరేషన్, మౌళిక వసతుల డైరెక్టర్ గోనుగుంట్ల విజయ్‌మార్, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమతం ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి. మాజీ ఎంపీపీ గుర్రం వనజ, నియోజకవర్గ కల్చరల్ విభాగం అధ్యక్షులు షరాబ్ యోగానంద ఆచారీ. మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మండల మాజీ కన్వీకర్ బగ్గిరి జయపురెడ్డిలతో పాటు పలువురు నాయకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఆలయాల వద్ద బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

